# మీ పల్లె ప్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

**చిత్రం: అమ్మాయి మనసు (1981)**

**పాడినవారు: S P బాలు**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

ఆ అ ఆ..  ఆ అ ఆ..

హా అ ఆ.. హా హా ఓ హొూ.. ఆ అ ఆ అ ఆ అ హా అ ఆ.. ఆ ఆ..

మీ పల్లె ప్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

మీ పల్లె ప్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

పిలిచింది నన్నె బృందావని.. పరదేశినైనా రారమ్మని!!

మీ పల్లె ప్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

**చరణం 1:**

నెమిలమ్మకు, సిరిమువ్వలే కరిమబ్బుల నీడలోనా.. తొడగాలని కోరుకున్నా

కుహు అమ్మకు, పులకింతగా మావి చిగురించు వేళా.. పూదండలే అల్లుకున్నా!!

గుబురైన కొమ్మని.. కుదురైన గూడుగా..

గుబురైన కొమ్మని.. కుదురైన గూడుగా..

కోరింది గోరింట!!

ఓ ఒ ఓ..

మీ పల్లె వ్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

పిలిచింది నన్నే బృందావని.. పరదేశినైనా రారమ్మని!!

మీ పల్లె వ్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

## చరణం 2:

మలిసందెల, తిలకాలతో అందాల తొలి పూజ చేసి.. మరి వెళ్ళాడే బాటసారి

అల ఆడగా, సెల పాడగా నా ఊహ ఉయ్యాలలూగి మరిపించనా పాట పాడి!!

సన్నాయి సొగసులా.. అమ్మాయి మనసులా..

సన్నాయి సొగసులా.. అమ్మాయి మనసులా..

సురపొన్నలే పూయగా!!

ఓ ఒ ఓ..

మీ పల్లె వ్రేపల్లెగా.. నీ గోము గోపెమ్మగా

పిలిచింది నన్నే బృందావని

పరదేశి నైనా రారమ్మని!!

మీ పల్లె వ్రేపల్లెగా.. మీ గోము గోపెమ్మగా..

నీ గోము గోపెమ్మగా!!